క్లుప్తంగా

'మిషన్ వాత్సల్య'పై అవగాహన కల్పించాలి



మిషన్ వాత్సల్య పథకం వివరాలు తెలుసుకుంటున్న వైస్ ఎంపీపీ దేవి

మునగపాక: మండలంలోని నాగులాపల్లి పాటిమీద అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం వైస్ ఎంపీపీ చిందాడ దేవి సందర్శించారు. కేంద్రంలోని పిల్లల సంఖ్య అడిగి తెలుసుకున్నారు. మిషన్ వాత్సల్య పథకానికి సంబంధించి ఇంతవరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయో తెలుసుకున్నారు. ఈ పథకంపై అవగాహన కల్పించాలని, అర్హత కలిగిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించాలని తెలిపారు. మునగపాక ఎంపీటీసీ-3 బోడకుర్తి గణేష్ పాల్గొన్నారు.

నాగులాపల్లిలో నేడు గడపగడపకు..

మునగపాక: మండలంలోని నాగులాపల్లిలో శుక్రవారం ఉదయం 6.30గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మలు పాల్గొనే కార్యక్రమానికి సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని అచ్చియ్యనాయుడు కోరారు.

'ఫ్యామిలీ డాక్టర్'తో మేలు



నాగులాపల్లిలో ఫ్యామిలీ డాక్టర్ సేవలను పరిశీలిస్తున్న ఎంపీడీవో రవికుమార్

మునగపాక: మండలంలోని నాగులాపల్లి సచివాలయ పరిధిలోని అమలవుతున్న ఫ్యామిలీ డాక్టర్ సేవలను గురువారం ఎంపీడీవో పి.రవి కుమార్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ విధానం వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈవోఆర్డీ ఈశ్వరరావు,సీహెచ్‌వో దేవకాంత,వైద్య సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

మునగపాక: మండలంలోని పల్లపు ఆనందపురంలో గురువారం నిర్వహించిన గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.అను ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూరో అండ్ కార్డియాక్ సైన్స్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ కర్రి వెంకట సత్యనారాయణ,ఎంపీటీసీ కర్రి నానిబాబులు ప్రారంభించారు. వెద్య నిపుణులు పాల్ కిరణ్,భవాని శంకర్,స్టాలిన్,ఆనంద్‌లు వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గుండెకు సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏఎన్‌ఎం విజయ, సచివాలయ ఆరోగ్య సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీ భార్గవి,వ్యవసాయాధికారి జ్యోత్స్నకుమారి తదితరులు పాల్గొన్నారు. 124మంది రోగులు శిబిరం ద్వారా సేవలు పొందారు.

వంటావార్పుతో నిరసన



వంటా వార్పు కార్యక్రమంలో కళాసీలు

రాంబిల్లి: రసూల్ డెకర్ పరిశ్రమ వద్ద కళాసీలు నిర్వహిస్తున్న ధర్నా గురువారం కొనసాగింది. వంటావార్పు కార్యక్రమంతో నిరసన వ్యక్తం చేశారు. తమకు ఉపాధి కల్పించాలని కలాసీలు డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



వెదురువాడలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరుపై లబ్ధిదారులను ఆరా తీస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

పాయకరావుపేట: రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. పట్టణంలోని లింగాలకాలనీలో జగనన్నే మా భవిష్యత్తు, మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అమలు తీరు, లబ్ధిదారుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. అనంతరం స్టిక్కరును డోర్‌కు అతికించారు. ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరూ సంతృప్తి వ్యక్తం చేయడంతో ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కూడా జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదించి, పథకాలు కొనసాగే విధంగా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను, సర్పంచ్ గారా ఉషశ్రీప్రసాద్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ, మండల కన్వీనర్ బొలిశెట్టి శ్రీను, ఎంపీటీసీ కోఆప్షన్ సభ్యుడు రాధాకృష్ణ, మేఘరంజన్, కేశనకుర్తి సత్తిబాబు, దోమాడ సుందరావు పాల్గొన్నారు.

మూడు గ్రామాల్లో...

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని వెదురువాడ, దుప్పుతూరు,మోసయ్యపేట గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించి, స్టిక్కర్లు అంటించారు. వెదురువాడలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ పుర్రె వర లక్ష్మి, గంగూలీ శ్రీను, రాజేష్‌వర్మ, మైనర్ రాజు తదితరులు పాల్గొన్నారు. దుప్పుతూరులో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దేశంశెట్టి శంకర్‌రావు, ఉపసర్పంచ్ దేశంశెట్టి ఈశ్వరరావు, సచివాలయ కన్వీనర్ కాసుబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మోసయ్యపేటలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పంచదార్ల పైడిరాజు, రాష్ట్ర శెట్టి బలిజ సంఘం డైరెక్టర్ వడిశెల శ్రీనివాసరావు, ఎంపీటీసీ లాలం శ్రీను, చొప్పారావు, కొమ్మోజు ఈశ్వరరావు, డీ.వి నాయుడు, తాతారావు, గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి: జగనన్నే మా భవిష్యత్... మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ప్రజల్లో విశేష స్పందన లభిస్తోంది. పంచదార్ల సచివాలయం పరిధిలో గల ధారపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ ముత్తా సూరిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకుడు చందక రాజు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు. ఇళ్లకు జగన్ ఫొటో ఉన్న స్టిక్కర్ అతికించారు. పథకాలు అందడంతో కృతజ్ఞతలు వ్యక్తం చేసిన ధారపాలెంలో యల్లపు వరహాలమ్మ అనే మహిళ జగనన్న చిత్రపటంతో కూడిన స్టిక్కరును చూస్తూ ఆనందంతో నమస్కారం చేశారు.

అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు

మునగపాక: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని నాగవరం సచివాలయ కన్వీనర్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దాసరి అప్పారావు అన్నారు. ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న జగన్ మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జగనన్నే మా భవిష్యత్...మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి నాగవరంలో గృహ సారథులు,వలంటీర్లతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోతో కూడిన స్టిక్కర్లను అంతికించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మరింత మేలు జరగాలంటే ప్రతి ఒక్కరూ జగన్ మోహన్‌రెడ్డికి మద్దతు పలకాలన్నారు.



వెంకటాపురంలో జగన్ ఫొటోకు నమస్కారం చేస్తున్న మహిళ



నాగవరంలో ప్రచారం చేస్తున్న సచివాలయ కన్వీనర్ దాసరి అప్పారావు

ఆకర్షణీయంగా చెరువులు

నక్కపల్లి: మండలంలో ప్రతి సచివాలయ పరిధిలో ఒక చెరువును ఆకర్షణీయంగా తీర్చి దిద్ది పార్క్ మాదిరిగా తయారు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఎంపీడీవో సీతారామరాజు తెలిపారు. కాగితలో ఎంపిక చేసిన చెరువును గురువారం ఆయన పరిశీలించారు. పాండ్స్ బ్యూటిఫికేషన్ పేరుతో ప్రతిగ్రామంనుంచి ఒక చెరువును ఎంపిక చేసి గట్లు పటిష్టం చేయడం, పిచ్చిమొక్కలు తొలగించడం, కొత్తగా మొక్కలు నాటడం,వాకింగ్ ట్రాక్ నిర్మించడం, సాయంత్రం సమయంలో కూర్చొనేందుకు బెంచీలు ఏర్పాటు చేయడం వంటి పనులు చేపడతామన్నారు. సాయంత్రం సమయంలో ఇక్కడ ప్రజలు సందర్శించేందుకు వీలుగా సదుపాయాలు కల్పించనున్నట్టు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పిచ్చిమొక్కల తొలగింపు, గట్టు పటిష్టం వంటి పనులు, మిగిలిన సదుపాయాలు పంచాయతీ సహకారంతో చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలోఈవోపీఆర్డీ వెంకటనారాయణ, సర్పంచ్ పోతంశెట్టి రాజేష్ ,ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం నక్కపల్లిలో చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాన్నిఎంపీడీవో సందర్శించారు.



కాగితలో చెరువును పరిశీలిస్తున్న ఎంపీడీవో సీతారామరాజు

ఉపాధి పనులు ప్రారంభం



బోడపాలెంలో ఉపాధి పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ ఎరుకునాయుడు

కోటవురట్ల: బోడపాలెం, కొత్తూరు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులను గురువారం ప్రారంభించారు. బోడపాలెం పెద్ద చెరువులో చేపట్టిన పనులను సర్పంచ్ శింగంపల్లి ఎరుకునాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో 650 మంది ఉపాధి కూలీలు పనుల్లో పాల్గొంటున్నట్టు తెలిపారు. ప్రతి కుటుంబం వంద రోజుల పనిదినాలను పూర్తి చేసుకోవాలన్నారు. ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత

మునగపాక: ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని గైనకాలజిస్టు తిరుమల జ్యోతి అన్నారు. మండలంలోని నాగులాపల్లిలో చంద్రశేఖర పిరమిడ్ ధ్యాన కేంద్రంలో గురువారం మధ్యాహ్నం మహిళల్లో ఆరోగ్య మార్పులకు సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ మానసిక సంకల్పంతో మహిళలు వ్యాధులను దూరం చేసుకోవచ్చన్నారు. ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ఉండాలని, వ్యాయామం అలవరుచుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ జ్యోతిని ఘనంగా సత్కరించారు. ధ్యాన గురువు సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దంత వైద్యులు భావన,మాళి,శ్రీదేవి.గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



గైనకాలజిస్టు జ్యోతిని సత్కరిస్తున్న మహిళలు

మహిళలకు ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీల్లో మహిళలు

ఎస్.రాయవరం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని గోకులపాడులో మహిళలకు గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. శుక్రవారం గ్రామంలో అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేయనున్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌తో ఇంటివద్దే వైద్యసేవలు

ఎస్.రాయవరం: ఫ్యామిలీ ఫిజీషియన్ విధానంతో ఇంటివద్దే వైద్య సేవలు పొందవచ్చని 104 వైద్యులు శ్రావ్య అన్నారు. గుడివాడ గ్రామంలో గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ నిర్వహించారు. సచివాలయం వద్ద వైద్య శిబిరం నిర్వహించి 80 మందికి వైద్య పరీక్షలు జరిపారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలు వివరించారు. కొత్తపోలవరం వెళ్లి ఇంటివద్ద ఉన్న రోగిని పరీక్షించి మందులు ఇచ్చారు.



వైద్య పరీక్షలు చేస్తున్న శ్రావ్య

16న ఆలయ వార్షికోత్సవం

అనకాపల్లిటౌన్: కేఎన్ఆర్‌పేట కొత్తూరులో వెలసిన పైడితల్లి అమ్మవారి నూతన ఆలయం మొదటి వార్షికోత్సవం ఈనెల 16వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ బోయిన మురళీమోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు తెల్లవారు జాము నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం 12 గంటలకు భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

వెలవెలబోయిన వారపు సంత

కశింకోట: కశింకోటలోని వారపు సంత గురువారం భానుడి ప్రతాపానికి వెలవెలబోయింది. కశింకోట, అనకాపల్లి, మునగపాక, యలమంచిలి మండల గ్రామాల నుంచి వ్యాపారులు కూరగాయలు, ఆకు కూరలు, వంట సరకులు, తదితర వాటిని అమ్మకానికి తీసుకొచ్చారు. ఉదయం 11 గంటల వరకు ఎండ తీవ్రత తక్కువగా ఉండటంతో జనం కొనుగోలు చేశారు. అక్కడి నుంచి ఎండ తీవ్రతరం కావడంతో సంతకు వచ్చేందుకు వెనుకడుగు వేశారు. దీంతో దుకాణాలు వెలవెలబోయాయి. సాయంత్రం ఎండ తీవ్రత తగ్గడంతో స్థానికులు, మండల గ్రామాలు, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు, ఒడిశా కూలీలు వచ్చి తమకు కావాల్సినవి కొనుగోలు చేశారు. దీంతో సంత కళకళలాడింది. కూరగాయల ధరలు స్వల్పంగా పెరిగాయి. కిలో టమాటా రూ.15 నుంచి రూ.20కు, బంగాళాదుంప రూ.20 నుంచి రూ.30కు పెరిగింది. ఉల్లిపాయ రూ.20, బెండకాయ రూ.40, దొండకాయ, బీరకాయ, క్యారెట్, బీట్రూట్ రూ.60, క్యాప్సికం రూ.80కు విక్రయాలు సాగాయి.



కశింకోటలో వెలవెలబోతున్న వారపు సంత

ఎండ వేడిమి తాళలేక..

మండలంలో సూర్యుడి తాపం గురువారం కూడా తగ్గలేదు. మరింత ఉష్ణోగ్రత పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు ఎండ వేడిమి తాళలేక ఇళ్లకే పరిమితమయ్యారు.

విద్యుత్ వైర్లు సరిచేయాలి



తిమ్మాపురంలో విద్యుత్ వైర్లను పరిశీలిస్తున్న ఏడీ రఘు

ఎస్.రాయవరం: తిమ్మాపురం గ్రామంలో చేతికి అందేటంత ఎత్తులో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు గుర్రం నానాజీ అధికారులను కోరారు. కస్తూర్బా పాఠశాల నుంచి ఆదర్శ పాఠశాలకు వరకు సుమారు 200 మీటర్ల వైర్లు చేతికి అందేలా ప్రమాదకరంగా ఉన్నాయని, పలుమార్లు తెగిపడ్డాయని పేర్కొన్నారు. ఈమేరకు స్పందించిన యలమంచిలి ఏడీ బి రఘు తిమ్మాపురంలో విద్యుత్ లైన్‌ను గురువారం పరిశీలించి, సరిచేస్తామని హామీ ఇచ్చారు.

దేశంలోనే ఆదర్శ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



నాగులాపల్లిలో ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేస్తున్న రమణమూర్తిరాజు, సుకుమారవర్మ

మునగపాక: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి గుర్తింపు పొందారని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు అన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. మండలంలోని నాగులాపల్లిలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును, ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్టు చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో మేలు జరుగుతోందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందుబాటులోకి తీసుకువచ్చారని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి జోరుగా సాగుతున్నట్టు తెలిపారు.డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ,సర్పంచ్ జామి చినమ్ములు,వైస్ ఎంపీపీ చిందాడ దేవి, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, సచివాలయాల మండల కన్వీనర్ పొలిమేర గణేష్, ఎంపీటీసీలు మళ్ల కాశీ సురేష్, సూరిశెట్టి రాము,బోడకుర్తి గణేష్, వైఎస్సార్‌సీపీ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

భోజనం బాగోక పస్తులు



మధ్యాహ్నం భోజనం నిర్వాహకులను ప్రశ్నిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

ఎస్.రాయవరం: స్కూల్‌లో పెడుతున్న ఉడికీఉడకని అన్నం తినలేకపోతున్నామని నారాయణపట్నం ఉన్నత పాఠశాల విద్యార్థులు తెలిపారు. భోజన నిర్వాహకులు సరిగా ఆహారపదార్థాలను తయారు చేయడంలేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ మేరకు గురువారం పాఠశాలకు వచ్చి భోజన నిర్వాహకులను నిలదీశారు. భోజనం బాగోలేకపోవడంతో పిల్లలు పస్తులు ఉండవలసి వస్తోందని వారు తెలిపారు. ఇదే విషయాన్ని చాలా సార్లు చెప్పినా ఫలితం లేకపోయిందని వారు చెప్పారు. కూరలు కూడా రుచిగా ఉండటంలేదని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు అందుబాటులో లేకపోవడంతో మరోమారు పాఠశాలకు వస్తామని వారు వెళ్లిపోయారు.

వరి పైరు పరిశీలన

మునగపాక: మండలంలోని గొల్లలపాలెం, వాడ్రాపల్లి గ్రామాల్లో వరిపైరును గురువారం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని, పీఎం కిసాన్‌కు సంబంధించి ఈకేవైసీ చేయించుకోవాలన్నారు.ఆర్‌బీకే సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఏఈవో లక్ష్మి,నాగవరం వీఏఏ మౌల్య తదితరులు పాల్గొన్నారు.



వరిపైరు పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రామారావు

అభివృద్ధే ధ్యేయంగా పాలన

పాయకరావుపేట: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి పాలన స్వర్ణయుగాన్ని తలపిస్తోందని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ ఆవరణలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగుతోందని చెప్పారు. ప్రభుత్వ పథకాలను చూసి ఓర్వలేని కొంతమంది లేనిపోని విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మళ్లీ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను, జిల్లా పబ్లిక్ వింగ్ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, మత్స్యకార, లీడ్ కార్పొరేషన్ డైరెక్టర్లు చోడిపల్లి శ్రీను, వేమగిరి కళ్యాణి లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ గారా ఉష శ్రీ ప్రసాద్, ఎంపీడీవో ఎ.సాంబశివరావు, తహసీల్దార్ కె.జయ ప్రకాష్, ఎంపీటీసీ కో ఆప్షన్ సభ్యుడు కాదా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

కల సాకారమైన వేళ..

98 డీఎస్సీ అభ్యర్థులు గురువులుగా బాధ్యతల స్వీకరణ

కోటవురట్ల: వారి చిరకాల కల సాకారమైంది. 98 డీఎస్సీ అభ్యర్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించారు. 98 డీఎస్సీలో ఎంపికైన కచ్చళ్ల సీతారామలింగమూర్తి, అర్జిబాబు, నారాయణరావు గురువారం ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టారు. ఎంఈవో పెన్నాడ అప్పారావుకు ఉత్తర్వులు అందజేసి విధుల్లోకి చేరారు. కోటవురట్ల శివారు గొల్లపేట ఎంపీపీ స్కూల్‌లో సీతారామలింగమూర్తి, పి.రామన్నపాలెం ఎంపీపీ స్కూల్‌లో అర్జిబాబు, ములగలలోవ ఎంపీపీ స్కూల్‌లో నారాయణరావు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల ఇన్నాళ్లకు నెరవేరిందన్నారు. వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని, దీంతో తమ జీవితాశయం నెరవేరిందన్నారు. సీఎం జగన్‌కు రుణపడి ఉంటామమని, గురువులుగా ఉత్తమ సేవలందిస్తామన్నారు.



ఎంఈవో అప్పారావుకు జాయినింగ్ ఆర్డర్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఠారెత్తించిన సూరీడు

కోటవురట్ల: భానుడి ప్రతాపంతో జనం ఠారెత్తిపోయారు. గత మూడు రోజులుగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గురువారం 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో పాటు తీవ్ర వడగాడ్పులు వీచాయి. ఉదయం 10 నుంచి ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో జనాలు ఇళ్లకే పరిమితమయ్యారు. రహదారులన్నీ నిర్మానుష్యంగా మారాయి.



నిర్మానుష్యంగా ఉన్న కోటవురట్ల మెయిన్‌రోడ్డు